పెళ్ళి కాదనుకున్న నల్లపిల్లను కానీ కట్నం ఆశించకుండా ఓ అందగాడూ, ఐశ్వర్యవంతుడూ పెళ్ళాడితే దాని వెనుక ఎంత కథ వుందో....

నుదుట కల్యాణ తిలకం దిద్ది, కంటికి కాటుక, ముక్కుకి ముక్కెర పెట్టారు. ఎడమ బుగ్గమీద సాదుతో చుక్క, బారుగా ఉన్న కేశాలను ఏ సవరం అవసరం లేకుండానే పెద జడగా అల్లి మొగలి పూలు కుట్టి, చివర కుచ్చులు పెట్టారు. పాపిట్లో పాపిడి బిళ్ళ, చెవులకు ఎఱ్ఱరాళ్ళ దుద్దులు, మెడలో ఎఱ్ఱరాళ్ళ నెక్లెసుతో సన్నని ఒంటిపేట గొలుసూ వున్నాయి. ఎఱ్ఱ పట్టుచీర, అదే రంగు పట్టు జాకెట్టు వేసుకుంది. కాళ్ళకి పసుపురాసి పసుపు, సున్నము కలిపి పారాణి, చేతులకువంకీలు, నడుముకి గజ్జెల వడ్డాణం, కాళ్ళకి గజ్జెలు పెట్టారు. ఇన్ని చేసినా మీనాలో పెళ్ళి కళ, ఉత్సాహం రాలేదు, కళ్ళలో ఆ కాంతి లేదు. మనసులో అటువంటి భావన లేదు.

అయితే మీనాకి ఇన్నాళ్ళూ పెళ్ళికాక పోవటానికి, అటువంటి భావం మదిలో మెదలడానికి కారణాలున్నాయి. ఒకటి మీనా నల్లగా ఉండడమే కాక అందం, ఆకర్షణ లేవు. రెండు ఎక్కువ చదువుకోలేదు. ఆ పల్లెటూళ్ళో పెద్దమనిషైన తర్వాత ఎనిమిదో తరగతితోనే పదమూడేళ్ళకే చదువు మానిపించేశారు. మీనా విషయంలో అసలు కట్నం ప్రసక్తే రాలేదు. ఎందుకంటే మీనాని చూసిన వెంటనే పెదవి విరిచే వారందరూ. కట్నం ఇంతకంటే ఇవ్వలేమని, మా పిల్ల ఇంతకంటే చదువుకోలేదనిచెప్పగలరుకానీ, 'మాపిల్ల బాగుండదు' అని చెప్పలేరుకదా! అందుకని మీనాకి చాలా పెళ్ళి చూపులేజరిగాయి. కట్నందాకా రాకుండానే అవ్నీ తిరిగిపోయాయి. వింత ఏమిటంటే మీనాకంటే నల్లగా ఉన్నవాళ్లు, ఎత్తుపళ్ళవాళ్ళు, మెల్లకన్నువాళ్ళుకూడా మీనా నచ్చలేదన్నారు. ఒకవేళ ఏ లక్ష, రెండు లక్షలో, కనీసం ఏభై వేలు కట్నమిస్తే ఎవరైనా ముందుకు వచ్చేవారేమో గాని మీనా తండ్రికి అంత తాహతు లేదు. ఆయనకి మీనా పెద్దకూతురు. మీనాకి ఇద్దరు చెల్లెళ్ళు, ఆఖరున నేనే వంశోద్ధారకుడ నంటూ ఒక చిట్టి తమ్ముడు పుట్టాడు. వాళ్ళకున్నది ఆ పల్లెటూళ్ళో చిన్న పెంకుటిల్లు, కౌలుకు తీసుకున్న రెండెకరాల పొలం. కౌలుకుపోగా మిగిలేది ఎక్కువేం ఉండదు. కటాకటిగా వాళ్ళ కుటుంబానికి సరిపోతుంది.

ఏ కాలానికి సంబంధించిన పంట ఆ కాలంలో వేసి ఎల్లవేళలా కష్టపడేవాడు మీనా తండ్రి. ఇంటి ముందు, వెనుక ఉన్న ఖాళీస్థలంలో అన్ని రకాల కూరగాయల మొక్కలు, పాదులు వేసేది మీనా తల్లి. ఉన్నదాంట్లో గుట్టుగా కాలక్షేపం చేస్తూ పైసా, పైసా కూడదీసి, మీనాకి పాతికేళ్లు వచ్చేటప్పటికి పదివేలు చేశారు. ఆ డబ్బుతో మీనా పెళ్ళి చేయాలని ఆయన సంకల్పం.

మీనాకి తల్లిదండ్రులు చెప్పినపుడు యధావిధిగా తయారై, పెళ్ళివారిముందు కూర్చోవడం. వాళ్ళు కాదన్నప్పుడు బాధపడక పోవడం, తనకంటే చిన్నవాళ్ళు, చక్కని వాళ్ళు అయిన చెల్లెళ్ళు వేళాకోళం చేసినప్పుడు చిన్నగా నవ్వడం, శనేశ్వరమని, దరిద్రదేవతఅని తల్లిదండ్రులు తిట్టినపుడు "అవును కామోసు" అనుకోవడం, ఊరివాళ్ళందరూ 'నల్ల తుమ్మమొద్దు. కొరివి దెయ్యం' అన్నప్పుడు "అవికూడాతనలాగే ఉంటాయి కాబోలు పాపం!" అని జాలి పడడం, ఎవరైనా సాయం చేయమన్నప్పుడు ఒళ్ళువంచి, శ్రమ తెలియకుండా చేతనైనంత ఉపకారం చేయడం, అలా సహాయం చేస్తున్నప్పుడు ఎవరైనా పని సరిగా చేయలేదని కసురుకుంటే, "అయ్యో! పొరపాటైపోయింది "అని చిన్నబోవడం ఇవి మీనా అలవాట్లు. ఇంకా చెప్పాలంటే వంటచేయడం, మొక్కలకి నీళ్లుపోయడం ఖాళీగా ఉన్నప్పుడు గచ్చకాయలు, చింత పిక్కలు ఆడుకోవడం కొంచెం పెద్దయ్యాక తనకి తెలియని ఏదో లోకం గురించి ఆలోచించడం ఈ లోకంతో సంబంధం లేనట్లు ఉండిపోయేది. ఎవరైనా పిలిచినా త్వరగా పలికేది కాదు. ఫలితంగా విసుగు, చివాట్లు తినడం అలవాటయ్యాయి. అసలు మీనాకి పెళ్ళే కాదన్న స్థిరనిశ్చయానికి ఇంట్లో వాళ్ళే కాక, ఊళ్ళోవాళ్ళు కూడా వచ్చాక, ఫలితంగా చెల్లాయిలు తమ పెళ్ళికి అక్క ఆటంకంగా ఉందని విసుక్కుంటున్న సమయంలో, మీనాని వదిలేసి తర్వాత వాళ్ళకి పెళ్ళి చేయాలని ఆమె తల్లి దండ్రులు నిర్ణయించుకున్న తరుణంలో ఎవరో దూరపు చుట్టం మీనాకి ఒక సంబంధం తెచ్చాడు. ఇన్ని జరిగిన తరువాత ఆ వచ్చిన సంబంధంకూడా అనుకున్న దానికి భిన్నంగా అంతస్థుకి మించినదైనపుడు మీనాలో పెళ్ళి కళకంటే ఒక విధమైన జంకు, నిరాశాభావం గోచరించాయి.


గౌరీపూజ చేస్తోంది కానీ. మనసు దేని మీద లగ్నమవటంలేదు. అసలు తానేం ఆలోచిస్తోందో తనకే తెలియని అయోమయ స్థితిలో పడిపోయింది మీనా. ఎవరెలా చెప్తే అలా చేస్తోందికానీ. ఎవరి పరిహాసాలు, చమత్కారాలు ఆమె తలకెక్కటం లేదు. గుండెను చీల్చుకుని నవ్వు పెదవులపై విరియటంలేదు. బుగ్గలపై కెంపులు మెరవటంలేదు. కళ్ళలో కాంతులు కురవటం లేదు.

పూజ ముగించి, కొబ్బరి బొండం చేతిలో పట్టుకుని నలుగురు ముత్తైదువులు వెంటరాగా ముందుకు నడిచింది. ఇద్దరి మధ్య సన్నని తెర అడ్డంగా ఉంది. ఒకరి ఆకారాలు ఒకరికి స్పష్టంగా కనబడటం లేదు. అసలు పెళ్ళికొడుకు ఎలా ఉంటాడో నన్న ఉత్సుకత లేదు మీనాలో. "తనకంటే అందంగా ఉంటాడన్న అతను తన నెందుకు చేసికొంటున్నట్లు?" అని ఆత్మ విమర్శ చేసుకోవటంలేదు. "అంత ఆస్తిపరుడు పయాపైసా కట్నం లేకుండా ఎవరికీ అక్కర్లేదన్న తనను ఎలా చేసుకుంటా"డని సందేహపడటం లేదు.

ముహూర్త సమయం ఆసన్నమైంది. జీలకఱ్ఱ, బెల్లం వధూవరు లిద్దరూ ఒకరి నెత్తిన ఒకరు పెట్టుకున్నారు. ఒక్క నిముషం అక్షింతల వర్షం కురిసింది. ఇద్దరి మధ్యా వున్న సన్నని అడ్డుతెర తొలగిపోయింది. ఇంత వరకూ ఒకరినొకరు చూసుకోకపోయినా ఇప్పుడు కూడా ఆదుర్దాగా, ఆర్తిగా కనీసం ఓరగా కూడా ఒకరినొకరు చూసుకోవటం లేదు. పురోహితులు చెప్పినట్లు యంత్రంలా చేస్తున్నారు. మంగళ సూత్రాన్ని అక్షింతలలో ఉంచి అందరికీ అక్షింతలు పంచుతున్నాడో పురోహితుడు.

పెళ్ళికొడుకుని చూసిన ఆడపెళ్ళివారందరూ మరోసారి బుగ్గలు నొక్కుకున్నారు.

మీనాకి అసలు పెళ్ళేకాదని, ఒకవేళ అయినా ఏ ఏభై ఏళ్ళవాడో, లేకపోతే పిల్లలున్న రెండో పెళ్ళివాడో జాలిపడి, అదీ కట్నం గుంజి చేసుకుంటాడని ఒకప్పుడు ఊరంతా కథలు, కథలుగా




చెప్పుకునేవారు. అటువంటివి ఇలా జరగడంతో తాము విన్నది నిజము అవునా కాదా అని మీనా వాళ్ళింటికి పెళ్ళి తెలుసుకుని మరీ బుగ్గలు నొక్కుకున్నారు మరి కొందరు.

మాంగల్యధారణ జరిగిపోయింది. మరోసారి అక్షింతల వర్షం కురిసింది. అందరికీ ఉత్సుకత కలిగించే తలంబ్రాల ఘట్టం చాలా మామూలుగా జరిగిపోయింది. పూలదండలు వేసుకున్నారు. కట్నాల చదివింపుల ఘట్టం వచ్చింది. ఉబుసుపోక పెళ్ళికి వచ్చినవాళ్ళు, ఈ పెళ్ళి సవ్యంగా జరుగుతుందా లేదా అని వింత చూడడానికి వచ్చినవాళ్లు భోజనాలుచేసి చక్కాపోతున్నారు. పెళ్ళికొడుకు కానుకలముందు పెళ్ళికూతురు కానుకలు సూర్యుడుముందు దివిటీలా, ట్యూబ్‌లైట్‌ముందు బెడ్‌లైట్‌లా, పెట్రోమాక్స్‌లైటుముందు చిన్న కిరసనాయిల్ బుడ్డిలా చిన్నబోతున్నాయి. ఎవరిలోనూ పెళ్ళి ఉత్సాహం, సంతోషం లేకుండా మీనా పెళ్ళి అయిపోయింది. మిగిలిన తతంగంకూడా చాలా మామూలుగా జరిగిపోయింది.

కట్నం ఇవ్వలేదని, ఎదుటి వాళ్ళు గొప్పవాళ్ళవడం చేత పెళ్ళి ఘనంగానే చేశాడు మీనా తండ్రి.


ఆ పెళ్ళయినా తిన్నగా కాపురానికి తీసుకువెళతాడంటే నే నమ్మలేను అనుకున్న వాళ్ళంతా మీనాని వెంటనే కాపురానికి పంపమని పెళ్ళికొడుకు తొందర చేశాడని విన్నప్పుడు మరోసారి విస్తుపోయారు. ఇన్ని జరుగుతున్నా మీనా పెదవులపై నవ్వులేదు. తనని కానట్లుగా. ఏమీ పట్టనట్లుగా ఉండిపోయింది.

వధూవరులు ఎంతో ఆశతో ఆనందంతో ఎదురు చూసే మధురఘట్టం తొలిరేయి వచ్చింది. అప్పుడు కూడా ఎవరి వేళాకోళాలకు, పరిహాసాలకు పెదవి విప్పలేదు మీనా.

"నీకేమీ వినిపించడం లేదేమిటీ? చెవుడొచ్చిందా?" అని ఒకావిడ అంటే. "మీ ఆయన పలకరించినా ఇలా ముంగిలా కూర్చుంటావేమిటి? మూగదానవనుకుంటాడు సుమా" అని నవ్వింది మరో ఆవిడ.

"మీనా!"

"................"




"మీనా! నిన్నే"
"ఊఁ"
"అలా ఉన్నావేం? సిగ్గా?"
"ఉహూఁ"

"మరి మాట్లాడవేం? నీకీ పెళ్ళి ఇష్టం లేదా? ఒక్కసారైనా నవ్వడం చూడలేదు" అసలు నన్ను చూశావా?"

చూడలేదన్నట్లు తల అడ్డంగా ఊపింది తల వంచుకునే.

"పోనీ ఇప్పుడు చూడు."

"…. …. …."

"చూడవా? నాతో మాట్లాడవా? ఇలా ఉన్నావేం?" మీనా భుజం మీద చెయ్యి వేసి, మునివేలితో గడ్డం పైకెత్తుతూ అడిగాడు.

మీనా అప్పుడు కళ్ళు పైకెత్తి చూసింది. బేలలా అమాయకంగా చూసే మీనా కళ్ళని ముగ్ధుడై చూసి, ముద్దాడాడతను.

మీనా చేతుల్లో ముఖాన్ని దాచుకొని వెక్కి వెక్కి ఏడ్చింది. అంతవరకూ ఆపుకున్న దుఃఖం ఇన్నాళ్ళూ ఎవరేమన్నా కంటనీళ్ళు పెట్టని మీనా అతని పాదాల దగ్గర జారిపోయి కుమిలి కుమిలి ఏడ్చింది.

"ఏమిటిది మీనా? ఏమైంది?" ఆదుర్దాగా అడిగాడు.

"చెప్పు మీనా! నాకు చెప్పవూ?" ాలించాడు.

మీనా దుఃఖం మరింత ఉధృతమైంది. కానీ తగ్గలేదు. మీనా భర్త ఆమెనలా వదిలేసి మంచంమీద పడుకున్నాడు. చాలా సేపటికి మీనాకి ఉపశమనం కలిగింది. కళ్ళు తుడుచుకుని, సూటిగా భర్తకేసి చూసి అడిగింది.

"మీరు నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు?"

"భలేదానివి మీనా! ఎవరైనా ఎందుకు పెళ్ళి చేసుకుంటారు?" మనసులో ఆశ్చర్యపోయినా, పైకి నవ్వుతూ అన్నాడతను.

"నిజం చెప్పండి. మీరు నన్నే ఎందుకు చేసుకున్నారు? మీకేం తక్కువ? కోరుకుంటే…." మీనా మాటలను మధ్యలోనే అందుకుని, "నీకేం తక్కువ మీనా?" ఎదురు ప్రశ్నించాడతను. మీనా అమాయకురాలేకానీ, తెలివితక్కువదికాదు అనుకున్నాడు.

"ఏమితక్కువ అనికాదు ఏమి ఎక్కువ అని అడగండి" చిన్నబుచ్చుకున్నా విసురుగానే అంది మీనా.

"అంటే అందరిలా నువ్వూ బాహ్య సౌందర్యం గురించి ఆలోచిస్తున్నావన్న మాట! అయినా మాటలు రావనుకున్నాను భలే గడుసుదానివేనే" మాట మార్చాలని చూశాడు.

"నా ప్రశ్నకి సమాధానం చెప్పండి" స్థిరంగా అడిగింది మీనా.

"దగ్గరకు రా, చెబుతాను" నవ్వాడు.

"ఉహూఁ ముందు చెప్పండి" అదే స్థిరత్వం మీనా గొంతులో.

"చెప్పలేకపోతే," కవ్వించాడ తను.

మీనా సూటిగా చూసిందికానీ సమాధానం చెప్పలేదు. ఆలోచిస్తూ ఉండిపోయింది. సమాధానం దొరకని ప్రశ్న! ఎప్పటికైనా దొరుకుతుందా? అసలు సమాధానముందా? ఉంటే ఏమై ఉంటుంది? అది తను నమ్మగలదా? ఒక్కసారిగా ఇన్ని ప్రశ్నలు వస్తున్నాయేమిటి తనకి?

"కమాన్ మీనా! ఇంత అందమైనరాత్రిని అందులో తొలిరేయిని ఈ పరిమళాల తాపంలో, సువాసనలమధ్య నిన్నెదురుగా పెట్టుకుని నేను భరించలేను రావూ?" మంచమీదనుంచి లేవకుండానే చేతులు జాపాడు.

ఒక్కక్షణం ఆ చేతులలో వాలిపోదామనిపించింది మీనాకి. కానీ "నిజమేలా తెలుస్తుంది? అసలు చెప్పరేం? ఏమిటాయన ఉద్దేశ్యం?" తనని తాను విగ్రహించుకుంది. "తన ప్రవర్తనకి ఆయనకు కోపం వస్తుందేమో! బాధపడతారేమో! ఇప్పు

5000-00 విలువగల ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 38 మొదటి బహుమతి వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డు మొత్తముగల నమూనా ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ మొదలైన వాటిలో ఏదైనా ఒకటి. కన్సొలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ చీరలు ధర రు. 70. అమ్మకం దరపై. ఇతర వాటితో వేరుగావున్న ప్రత్యేక సొల్యూషన్‌కు మొదటి బహుమతి. అదే సొల్యూషన్‌కు కన్సొలేషన్ బహుమతి వుండును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. క్లోజింగ్ తేదీ : 30-4-77

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 13 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

తెల్ల కాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 14 (పదునాలుగు) నుంచి 29 (ఇరువది తొమ్మిది) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 86 (ఎనభై ఆరు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్ట మొదటి ఎంట్రీకి రు. 101/-లు స్పెషల్ బహుమతి ఇవ్వబడును.

Usha Textiles (WAJ-86-30) P. B, 9406, Delhi-110051

డెలా?" ఎటూ ఆలోచించలేక అలాగే నిలబడిపోయింది మీనా.

"అయినా ఈ ధర్మ సందేహం నీకెప్పుడు కలిగింది? అందుకేనా ఎవరితోనూ మాట్లాడకుండా అంత ముభావంగా ఉన్నావ్?"

"కాదు. నాకీ ధర్మ సందేహం ఇప్పుడే కలిగింది. ఇప్పటిదాకా నాకే అనుమానం లేదు కాకతాళీయంగా ఏదో కారణముండే ఈ పెళ్ళి చేసుకున్నారని, అందుకే కనీసం నన్ను చూడకుండా పెళ్ళికి ఒప్పుకున్నారని, మీరు నన్ను ప్రేమించరని, సరిగా చూడరని...."

ఫక్కున నవ్విన భర్తను చూసి సీరియస్‌గా చెబుతున్న మీనా ఆగిపోయింది. అతనింకా గలగలా పొట్టచెక్కలయ్యేలా నవ్వుతూనే ఉన్నాడు. మధ్య మధ్యలో "మీనా! మీనా! భలే మీనా!" అంటూ పొట్టపట్టుకుని, కళ్ళలో నీళ్ళు తిరిగేలా అంత గట్టిగా అంతసేపు నవ్వుతుంటే తన మాటలో పొరపాటేమిటో అర్థంకాక తెలబోయి చూసింది మీనా.

"నేనేమన్నానని అంతలా నవ్వుతున్నారు?" మీనా మొట్టమొదటిసారిగా భర్తమీదే విసుక్కుంది.

అతను నవ్వాపాడే కానీ, పెదవులమీద చిరునవ్వు చెదిరిపోలేదు. "ఇట్రా మీనా! ఇలా వచ్చి కూర్చో, చెబుతాను"అన్నాడు.

మీనా మెల్లగావచ్చి అతని ప్రక్కన కూర్చుంది.

"ఏదో కారణం ఉంటేనేగానీ నిన్ను పెళ్ళి చేసుకోనని, ఒకవేళ చేసుకున్నా ప్రేమించనని ఎందుకనుకున్నావ్?" వచ్చే నవ్వును ఆపుకుంటూ అడిగాడు మీనా భర్త.

"ఏమో నాకలా అనిపించింది."

"అందం, చదువు, అంతస్తు, హోదా. ఆస్తి, మంచి ఉద్యోగం ఇన్ని వున్న నేను ఏమీ లేని నిన్ను ప్రేమించలేనని అనుకున్నావు కదూ. నువ్వేకాదు. అందరూ అలాగే అనుకుంటున్నారుకదూ! నేను నీకొక కథ చెప్పనా? అదే నీ ప్రశ్నకు సమాధానం" మీనాని ప్రక్కనే పడుకోబెట్టుకుని ఆమె నడుంచుట్టూ చెయ్యివేసి. దగ్గరకు తీసుకుని చెప్పడం ప్రారంభించాడతను.

"ఒక ఊళ్ళో ఒక అందమైన అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి వాళ్ళు గొప్పవాళ్ళు కాకపోయినా బాగానే డబ్బుంది. తను అందంగా ఉంటానని, చదువుకున్నానని బోల్డంత గర్వం ఆ అమ్మాయికి. కానీ పైకి నవ్వుతూ బాగానే మాట్లాడేది.

ఆ అమ్మాయికి ఓ అనాకారి బావ ఉన్నాడు. చామన చాయగా ఉంటాడుగానీ సన్నగా, పొట్టిగా ఏమాత్రం అందంగా ఉండడు. అదీ కాక అతనికి చిన్నప్పుడు పోలియో రావడంతో కాలు ఈడుస్తూ నడిచేవాడు. కానీ వాళ్ళకి చాలా ఆస్తిఉంది. అతనికి మంచి ఉద్యోగం ఉంది. అన్నిటినీ మించి తన అందమైన మరదలంటే అతనికి కావలసినంత ప్రేముంది. ప్రేమ గుడ్డిదంటారు. అసలు ప్రేమ అనేది ఎప్పుడు, ఎవరిమీద, ఎందుకు కలుగుతున్నది ఎవరు చెప్పగలరు? చిన్నప్పటినుంచీ కలిసి తిరగడంవల్లనైతేనేమి, ఆ


పిల్లలలో చాలమంది అవసరమైనన్ని పాలు తాగరు



అందుకే వారికి కావాలి
కాల్షియం-శాండోజ్® బిళ్ళలు

భారతదేశంలో చాలమంది పిల్లలలో కాల్షియం కొరత ఉంది

మరి మీ పిల్లలలో కూడానా? మీ పిల్లలకు కావలసిన కాల్షియమ్ పోషణ వారి పళ్ళకూ, ఎముకలకూ లభిస్తోందా అన్నది మీరే చూసి చెప్పగలరు. వారిలో అందరూ రోజుకు చెరో 3 పెద్ద గ్లాసుల పాలు తాగుతున్నారా? లేదు! అయితే వారికి కాల్షియమ్-శాండోజ్ బిళ్ళలు తప్పనిసరిగా కావలసిందే.

కాల్షియమ్-శాండోజ్ గట్టిపళ్ళు, దృఢమైన ఎముకలు పెంపొందేందుకు తోడ్పడుతుంది. విటమిన్ సి, డి, బి12తో బలపరచపడి, రాస్ప్‌బెర్రీ రుచిగల కాల్షియమ్ శాండోజ్ బిళ్ళలు బలే రుచికరమైనవి. పిల్లలు ఆవంటే ముచ్చట పడతారు.

కాల్షియమ్-శాండోజ్—ప్రపంచంలో మేలైన కాల్షియమ్ స్విట్జర్‌లెండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది.



మీ పిల్లలకు రోజూ కనీసం 4 కాల్షియమ్-శాండోజ్ బిళ్ళలు కావాలి-2 బిళ్ళలు ప్రతిసారి భోంచేసే ముందు



కాల్షియం-శాండోజ్®
గట్టి పళ్ళు, పటిష్టమైన ఎముకలకోసం

SANDOZ

daCunha/CS/19 TL

ఉచితము !  ఉచితము !

## తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AJ)
.o. Katrisarai (GAYA)

## కాయకల్ప చికిత్స

3 లేక 4 మాసములలో ఈ చికిత్సవలన అకాలములో నెరసిన తల వెంట్రుకలు నల్లబడును. జుట్టు రాలిపోవుట ఆగిపోయి దట్టముగా వెంట్రుకలు మొలచును. ఎన్ని సంవత్సరముల నుండి ఉన్న చత్వారమైనను తొలగిపోయి, కండ్లజోడుతో నిమిత్తం లేకుండా మంచి చూపు కలుగును. కదలిపోయిన పండ్లన్నియు బిగిసిపోవును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు 3 రూపాయలు యం. ఓ. పంపవలయును.

ఇట్లు,
వివేకానంద
కార్యదర్శి.
శ్రీ యోగాశ్రమమ్
పెదవాల్తేరు P.O,
విశాఖపట్టణము—3

అమ్మాయి అందం మీద మోజు పెరగడం వల్లనైతేనేమీ తన మరదలిని ప్రేమించి. పెళ్ళి కూడా చేసుకోవాలనుకున్నాడా పూర్ ఫెలో, కానీ ఆ అమ్మాయికి తన బావంటే ప్రేమలేదు. కనీసం జాలి, సానుభూతి అయినా లేవు. అవి లేకపోయినా ఎవరికీ అవసరం లేదనుకో, ఏదో వంకన ఎప్పుడూ అతన్ని ఆడిస్తూ, మనస్సులోనే సంతోషపడేది.

అతను తల దువ్వుకుంటుంటే మధ్యలో వెళ్ళి 'క్రొత్తరకంగా' అని చెప్పి పిచ్చిగా దువ్వి,

"అబ్బ! బావా! నువ్విప్పుడు ఎంత బావున్నావో తెలుసా?" అని వేళాకోళమాడేటప్పటికి నిజమనుకుని పొంగిపోయేవాడా మానవుడు

"బావా నువ్వు బెల్ బాటమ్ వేసుకుంటే అచ్చు హీరోలాగుంటావు" అనగానే, తనకి బావుండకపోయినా నిజంగానే బెల్ బాటమ్‌లు కుట్టించుకుని వేసుకునేవాడు.

"బావా! బజారులో ఇవాళ మంచి బాంబే డైయింగ్ శారీ చూశాను. నాకు కొని పెట్టవూ" అన్నప్పుడు ఉప్పొంగిపోయి వెంటనే కొనిచ్చేవాడు. అదేకాదు ఏ వస్తువైనా సరే అదెంత ఖరీదైనా సరే!

"బావా! ఇవాళ మా కాలేజికి సెలవు. నువ్వుకూడా సెలవు పెట్టరాదూ! నాకు బోర్ కొడుతోంది. కాసేపు ఏ చెస్సో ఆడుకుని మ్యాట్నీకి చెక్కేసి, వచ్చేటప్పుడు ఐస్‌క్రీం తిని, అలా పార్క్‌కెళ్ళి ఇంచక్కా కబుర్లు చెప్పుకుందాం." అంతే! వెంటనే అమలు జరిపేవాడు. ఒకటేమిటి ఆమె నోటి నుంచి ఏదివచ్చినా కాదని ఎరగడు. అదంతా ఆమెకి తనమీద ప్రేమే అనుకునేవాడు కానీ, తన పిచ్చి ప్రేమను ఆమె తన అవసరాలకు, స్వార్థానికి ఉపయోగించుకుంటోందని ఊహించలేక పోయాడు. అంతవరకు బాగానే ఉంది. కానీ చివరకు తన ప్రియుణ్ణి కలుసుకుందుకు కారులో వెళ్ళేందుకు, వాళ్ళిద్దరూ వెళ్ళే సినిమాలకు బాల్కనీ టిక్కెట్లు కొనమని అతన్ని పురమాయించేది.

"నువ్వతనితో అలా తిరగడం బాగుండదని బావ అంటే-

"ఎవరికి బావుండదు?" అని కోపంగా అడగాలనిపించినా అతనితో వున్న అవసరాన్ని గమనించి, ఏదో ఫ్రెండ్‌ననినా వెంటబడుతున్నాడు. పూర్ ఫెలో! ఏదో ఈ నాలుగు రోజులేగా! తరువాత వాడే మెల్లగా జారుకుంటాడు" అని నవ్వేసేది. ఆమె బావ నిజమని నమ్మేవాడు. కానీ అతనిగురించి తనతో ఇలా చెబుతోందికదా,



లేపాక్షి శిల్పము

చిత్రం వై. బాలయ్య, సిద్ధిపేట

తన గురించికూడా అతనితో ఇలాగే చెబుతోందేమో నన్న అనుమానం రాకపోలేదు. గట్టిగా కోప్పడితే "నిన్నసలు ప్రేమించటంలేదం"టుందేమోనని భయంతో మనస్సులోనే బాధపడేవాడు. "సోషల్‌గా ఉంటుంది. తప్పేముంది? మంచిదేగా" అని సమర్థించుకునేవాడు.

రాను రాను బావతో చనువు తగ్గించేసిందా అమ్మాయి. ఇప్పుడు అతనితో అవసరం కూడా తీరిపోయింది. అతని గుండెలు బ్రద్దలుచేసి, ఆరని అగ్నిగుండాలు సృష్టించి, ప్రేమకు క్రొత్త అర్థాన్ని నిర్వచించి, పెద్దవాళ్ళను ఒప్పించి, తను ప్రేమించినవాణ్ణి ఝామ్మని పెళ్ళి చేసుకుంది. ఇన్నాళ్లూ బావతో తిరిగి అతనిలో ఆశలు రేపిందని ఆమెకీ తెలుసు ఇంట్లో అందరికీ తెలుసు. కానీ ఎవరూ ఎందుకిలా చేశావని?" అడగలేదు-తనకి నచ్చిన వాణ్ణే చేసుకుంది తన అందానికి బావ సరిపోడనే అహంభావం!"

"పాపం అతనేమయ్యాడు?" ఉండబట్టలేక అడిగేసింది మీనా. మీనా ఆదుర్దాకి చిన్నగా నవ్వుకున్నాడు మీనా భర్త.

"పూర్తిగా నేను ఒకసారి అంటే పెళ్ళి

కాకముందు ఆమె బావ ఇలాగే అడిగాడు. ఎలాగ?"

"ఏమో!" నాకేం తెలుసన్నట్లు ఆశ్చర్యంగా చూసింది.

"అంటే నీలాగా! నాకేం ఉందని నన్ను ప్రేమిస్తున్నావు? ఈ అంద విహీనుడిపై నీ కెందుకింత ప్రేమా? అని"

"ప్రేమకి అందమేమిటి? అందంలేకపోతేనేం? ఆస్తుండి, ఉద్యోగముండి మంచివాడని తెలిసి ప్రేమించవచ్చుకదా!" అని సమాధానం చెప్పేది. ఏ ప్రేమకథలు చదివే అమ్మాయినో ఆ ప్రశ్నవేస్తే. కానీ మీనాకు అలాంటి ప్రేమ కథలు తెలియవు. అందుకని "అప్పుడా అమ్మాయి ఏమయింది?" అంది అమాయకంగా. ఉత్సుకతతో.

"ఏమంటుంది? ఊహించు" ఎదురు ప్రశ్నించాడు.

"మీలాగే నవ్వి ఉంటుంది" టక్కున అనేసింది మీనా.

"అమ్మో! గడుసుదానివే! ఆ అమ్మాయి నవ్వింది కానీ,నాలాగా కాదు. చిన్నగా నవ్వి ఊరుకుంది. "నేను నిన్ను ప్రేమిస్తున్నాననుకుంటున్నావా పిచ్చిబావా!" అన్నట్లు వ్యంగ్యంగా నవ్వింది. కానీ అతడు అర్థం చేసుకోలేదు. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనబడినట్లు ప్రేమలో పడ్డవాడికి ఎవరేం మాట్లాడినా అలాగే ఉండి. ప్రపంచమంతా ప్రేమమయంగానే కనబడుతుందట!"


"ఇంతకూ అతని సంగతి చెప్పనేలేదు" ఆదుర్దా, నిష్ఠూరం ధ్వనించాయి మీనా గొంతులో.

"అతనప్పుడు ఏం చేయాలి? ఏమౌతాడని నీ ఉద్దేశ్యం?"

"ఇదుగో ఇలా ఎదురు ప్రశ్నలు వేస్తే నేను విననంతే" చటుక్కున లేస్తూ అంది మీనా బెదిరిస్తున్నట్లుగా. 'తన ప్రశ్నకి, అతను చెప్పేదానికి సంబంధమేమిటబ్బా?' అనికూడా అనుకోకపోలేదు మనసులో.

"వినకపోతే మానెయ్. నాకేం? అతనేమయ్యాడోనని బాధపడి, బెంగపడి రాత్రంతా నీకే నిద్రపట్టదు" కళ్ళు మూసుకుని పడుకుంటున్నట్లు నటించాడతను.

మీనా దాహంవేసి మంచినీళ్ళు త్రాగడానికి లేచింది. మీనా నిజంగానే వెళ్ళిపోతుందేమోనని జడపట్టుకు లాగాడు క్రీగంట ఆమెను గమనిస్తున్న భర్త. మీనావచ్చి అతని గుండెలమీద పడడం, ఆమెను రెండు చేతులతోనూ చుట్టేసి, గాఢంగా హృదయానికి హత్తుకుని, అధరామృతాన్ని గ్రోలడం అన్నీ ఒక్క క్షణంలో మీనా పరిస్థితి ఊహించే లోపల జరిగిపోయాయి.



మలేషియా ఆంధ్రమహాసభ అధ్యక్షుడు, వచ్చే సంవత్సరం ఏప్రియల్ మాసంలో మలేషియాలో జరగనున్న ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల అంతర్జాతీయ కమిటీ అధ్యక్షుడు డా॥ సి. అప్పారావు, మలేషియన్ ఎయిర్‌వేస్ సిస్టమ్‌లో ఉన్నతాధికారిగా పనిచేస్తున్న శ్రీ వి. యస్. రామచంద్రన్ ఇటీవల హైదరాబాదు విచ్చేసినప్పుడు భారత-మలేషియా తెలుగు మైత్రీ సంఘం ఏర్పాటు చేసిన గౌరవసభలో తీసిన చిత్రం. ఈ సభకు ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల అంతర్జాతీయ కమిటీ కార్యదర్శి, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ ఎస్. వి. యస్. ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

"నాకు దాహం వేస్తోంది. మంచి నీళ్ళు త్రాగాలి" ఎలాగో అతన్ని తప్పించుకుని సన్నగా గొణిగింది మీనా.

"నాకూ వేస్తోంది దాహం."

"ఉండండి. అయితే మీకూ ఇస్తాను."

"ఉహుఁ నాకు వేసేది ఆ దాహం కాదు" కొంటెగా నవ్వాడు.

"మరి?" మరో దాహం ఏమిటో అర్థం కాలేదు అమాయకురాలు, చదువురాని పల్లెటూరి మీనాకి. నిజానికి అతను చెప్పినవి


## గొప్ప అవకాశం

మొత్తం 54 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 12 | 17 | 10 | 15 |
| 21 | 6 | 19 | 8 |
| 14 | 13 | 16 | 11 |
| 7 | 18 | 9 | 20 |

(ట్రాన్సిస్టర్ల ప్రచారం కొరకు మరియు అమ్మకమునకు చేయు పథకం)

మొదటి బహుమతి; మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి; (200)లేక అందరు ఎంట్రీదారులకు ఎక్కడైన ఏ అంకైన సరియైనది అయినచో సోని 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు దర : 270/—లో సగం ధర. నిబంధనలు: దిగువ నీయబడినవి జాగ్రత్తగా చూడండి. 1. ఖాళీ కాగితముపై 7 నుండి 22 వరకుగల అంకెలను ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 58 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అది ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు ఈ సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేని యెడల మొదటి, రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారు పోస్టేజి ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 6. ఫలితము మరియు స్టేషనరీ కొరకు 45 పైసల స్టాంపులు పంపండి. 7. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 8 లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే.

ముగింపు తేదీ : 24-4-77 ఫలితం : 26-4-77

MAYUR TRADERS (AJS-58) Jaiganj, ALIGARH-30.

# నువ్వు...

నువ్వు నా కళ్ళలోకి చూడలేక
పశ్చిమాకాశాన్ని నీచెక్కిళ్ళమీదకి
ఆహ్వానించినప్పుడు–
ఈ పదేళ్ళ పొడవునా అక్కడా
అక్కడా
బంగారు రజంలాగ చల్లిన
నీకై ఆలోచనల్ని ఆత్మ[illegible]గా పోగు
జేస్తాను–

ఈ తూర్పు ఆకాశాన్ని మోసం
చేస్తాడనుకొన్నప్పుడు
సూర్యుడు తొంగి చూసిన ఉదయం
ఎలా ఉంటుంది!
నీకు నేనో జ్ఞాపకం కావచ్చు–
పూల తోటలో గాలి పచార్లు చేస్తు
న్నప్పుడు
సువాసనకి కారణం వెదుక్కో
నక్కరలేదు–

జీవితం అలసిపోడానికి యింకా
రవంత ఆలస్యముంది
నువ్వు మనసారా నవ్వినప్పుడు
మళ్ళీ కోరికలురహస్యంగా నాచుట్టూ
ముసురుకోవడం ఎరుగుదును–
ప్రేమని ఘుచ్చి రేకుల్తో, మలయ
పవనాల్తో
అలంకరించే ఆలవాటు ఏనాడో
తప్పిపోయింది–

నువ్వు దాటుకువెళ్ళే ప్రతి క్షణం
లోనూ
నా జ్ఞాపకాల ఊపిరి నిన్ను పలక
రిస్తే
నేను నిన్ను పిలుస్తున్నానని గుర్తు
పట్టు–

గొల్లపూడి మారుతీరావు

కొన్ని అర్థం కాలేదు.

"ఇది" అన్నాడు ఆమెని చేతులతో గాఢంగా, మరింతగా హృదయానికి హత్తుకుని, ఆర్తిగా ఒళ్ళంతా ముద్దులతో ముంచెత్తుతూ.

ఎన్నడూ ఎరగని తీయని అనుభూతికి, తాను ఊహించని మరోలోకానికి వెళ్ళిపోయింది మీనా. తన దాహంమాటే మర్చిపోయింది.

"నన్ను చూస్తే మీకు అసహ్యం వేయడంలేదు? ఈ దురదృష్టవంతురాలి మీద మీకెందుకింత ప్రేమ? కాదు నేను నిజంగా ఎంత అదృష్ట...." తను పొందలేదనుకున్న ఆనందాన్ని పొందినపుడు ఆ మనిషి పొందే సంతోషానికి మురిసిపోతూ అంటుంటే,

"అబ్బా! ఇప్పుడవన్నీ ఎందుకు డార్లింగ్! రేపు మాట్లాడుకుందాంలే" అన్నాడు మీనా భర్త. అతని హృదయం తృప్తితో నిండిపోతే, మీనా మనసు ఆనందంతో పొంగిపోయింది. ఎవరదృష్టవంతుడు? ఒకరు అనుకున్నది సాధిస్తే, మరొకరు సాధించలేననుకున్నది పొందారు.

మర్నాడే ప్రయాణమయ్యారు మీనా దంపతులు. మీనా ఎప్పటిలాలేదు. చాలా ఉత్సాహంగా తిరుగుతుంటే, అందరితోనూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా మాట్లాడుతుంటే, మరోసారి, బహుశా అదే ఆఖరుసారి అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు. ఆఖరికి మీనా తల్లిదండ్రులు, చెల్లెళ్ళు కూడా మీనాని చూసి ఆశ్చర్యపోయారు.

"ఏమండీ!" అంటూ అతని వెంటే తిరుగుతూ, అన్నీ సర్దుతూ మళ్ళీ ఏదో గుర్తుకు వచ్చినట్లు అతన్ని సలహా అడగడం. అతను కవ్విస్తే ఉడుక్కోవటం, వెనకాల చేరి అల్లరి చేస్తుంటే ముద్దుగా విసుక్కుంటూ ఏయ్ అని కసురుకోవటం హన్నా! మీనా ఒక్కరోజులో ఎంత మారిపోయిందీ!" అనుకునేలా ప్రవర్తించింది. మీనాతో ఎవ్వరూ బయలుదేరలేదు. ఆమెకి పెట్టవలసిన చీరా, సారెతో కాపురానికి పంపేసి చేతులు దులిపేసుకున్నారు.

"ఏమండీ! నిన్నటి కథ పూర్తి చేయలేదు." ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంటులో ఇద్దరే ఉన్నారు. హనీమూన్‌కని బయలుదేరారు మీనా దంపతులు. తన ఒడిలో తలపెట్టుకుని పడుకున్న భర్తని అడగకుండా ఉండలేకపోయింది.

అతని కళ్ళలో తడి కనిపించింది. "అతనెవరో కాదు మీనా! నేను చెప్పింది కథ కాదు. నిజంగానే జరిగింది. వాడు.... మా అన్నయ్య- చచ్చిపోయాడు." తన ఒడిలో తల పెట్టుకుని బోర్లాపడుకుని ఏడుస్తున్న భర్తని ఎలా ఓదార్చాలో అర్థం కాలేదు మీనాకి. ఆమె కంటి నుంచి కూడా అప్రయత్నంగా కన్నీళ్ళు జారి, అతనికి ఓదార్పులా అతని శిరస్సుమీద పడ్డాయి. ఆ బావ తన బావగారేనంటే నమ్మలేకపోయింది. ఎవరు నమ్మినా నమ్మకపోయినా నిజం అబద్ధం కాదు. అబద్ధం నిజంకాలేదు.

దుఃఖం తగ్గినా చాలాసేపు అలాగే ఉండిపోయాడు మీనా భర్త. నవ్వుతూ నవ్వించిన భర్తేనా? మనసులో ఎంతో బాధ ఉన్నవాళ్ళే పైకి తేలిగ్గా, హాయిగా నవ్వగలరన్నది ఎంత నిజం?" అనుకుంది మీనా.

అతను బాత్రూమ్‌కి వెళ్ళి ముఖం కడుక్కొని వచ్చాడు. మీనా పైటతో ముఖం తుడుచుకుని, మామూలు మనిషైపోయాడు. ఫ్లాస్కులోంచి మీనా అందించిన కాఫీ త్రాగి, చెప్పటం మొదలుపెట్టాడు.

"నిన్ను బాధపెట్టానుకదూ! మొదటి రాత్రి ఎవరికైనా జీవితంలో కలకాలం నిలిచిపోయే మధురమైన రాత్రి. అటువంటి రాత్రిని రసాభాసం చేయడం ఇష్టంలేక, ఆ సమయంలో మా అన్నయ్యను గుర్తు తెచ్చుకుని బాధపడడమే కాక, నిన్ను కూడా బాధపెట్టడం ఇష్టంలేక అంతటితో చెప్పడం ఆపేశాను. అంతేకానీ నిన్ను సస్పెన్సులో పెట్టాలని కాదు.

మా మామయ్యా వాళ్ళు, మేమూ ఒకే ఊళ్ళో ఉండేవాళ్ళం. అందుకని మా మామయ్య కూతురు, అన్నయ్యా అంతగా కలిసి తిరగడానికి అవకాశం దొరికింది. మా అన్నయ్యకి, నాకూ అయిదేళ్ళు తేడా ఉంది. అన్నయ్య ఉద్యోగంలో చేరినప్పుడే నేనూ కాలేజిలో అడుగుపెట్టాను. అన్నయ్య ఏ అర్థరాత్రి, అపరాత్రికో వచ్చి నన్ను తలుపు తీయమనేవాడు. మరి మామయ్య కూతురు సెకండ్ షోకి వెళ్దామంటే వెళ్ళాల్సిందేగా! నేనేది కావాలన్నా ఇచ్చి, నేనంటే ప్రాణంపెట్టే అన్నయ్య కోసం నేను ఏం చేయడానికైనా సిద్ధపడేవాణ్ణి.

"బంగారంలాంటి కోడలు వస్తుంద"ని మనసులో సంతోషంగా ఉన్నా, పైకి "పెళ్ళి కాకుండా ఆ తిరుగుళ్ళేమిటిరా?" అని అన్నయ్యను మందలించేవారు అమ్మా, నాన్న. అందుకని రహస్యంగా చేసినవన్నీ నాతో చెప్పి మురిసిపోయేవాడు అన్నయ్య. నాకేమీ అర్థం కాకపోయినా అన్నయ్య కోసం అన్నీ విని నేనూ సంతోషించేవాణ్ణి ఒకరాత్రి నన్ను దగ్గరికి పిలిచి చాలా విషయాలు చెప్పాడు.

## గాథావళి :

# మోతీలాల్ నెహ్రూ జలుబు

పండిట్ మోతీలాల్ నెహ్రూకు ఒకసారి తీవ్రంగా జలుబు చేసింది. ఖద్దరు రుమాలుతో ముక్కు తుడుచుకోవడంతో ముక్కు ఎర్రగా అయింది. ఒక స్నేహి



తుడు "జలుబు చేసిందా మోతీలాల్ జీ?" అని అడిగాడు.

"అవును. కానీ ఇది రెండు మూడు రోజుల్లో తగ్గిపోతుంది." అన్నారు మోతీలాల్ నెహ్రూ.

"మీకెలా తెలుసు!" అన్నాడు ఆ స్నేహితుడు.

"గాంధీజీ రాజ్యంలో ఖద్దరు రుమాలుతో ముక్కు తుడుచుకోవడం వల్ల ముక్కే మాయమయేటప్పుడు జలుబు ఇంకా ఎలా వుంటుందయ్యా" అన్నారు మోతీలాల్ నెహ్రూ ముక్కు తుడుచుకుంటూనే.

—అల్లూరి అరుణ

"ఒరేయ్ తమ్ముడూ! ఈ అనాకారి వాణ్ణి స్వంత మామయ్యే కూతురే ప్రేమించలేక మోసంచేస్తే ఇంకెవరు ప్రేమించగలరు? ఈ బాధని నేను భరించలేనురా. నేను ఏమైపోయినా నాకు బెంగ లేదు. కానీ తమ్ముడూ, నీ అన్నయ్యగా ఒక్కటి మాత్రం నిన్ను కోరుతున్నానురా! నీ కిష్టం లేకపోతే పాటించకు. కాని నన్ను అర్థం చేసుకుని. నా మీద నమ్మకముంటేనే ఒప్పుకో. జీవితంలో ఏ సుఖానికీ, అదృష్టానికు ఒక్క ప్రేమపూరితమైన పలుకును నోచుకొని ఓ అభాగ్యురాలిని పెళ్ళి చేసుకోరా! అప్పుడా అమ్మాయి పొందే ఆనందాన్ని కళ్ళారా చూడగలవు. మెల్లిగా మెట్లెక్కి రాగలవాడికి ఏ చేయూతా లేకపోయినా పైకి ఎక్కగలడు. కానీ, ఒక్క మెట్టుకూడా ఎక్కలేని వాడికి చేయూతనిచ్చి పైకి ఎక్కించడంలోనే నిజమైన ఆనందం ఉంది. ఈ తుచ్ఛమైన బ్రతుకుకోసం జీవిత కాలాన్ని వృధాచేసుకొని అనవసరమైన వాటి గురించి ఆలోచించకు. అందం, ఐశ్వర్యం ఉన్న అమ్మాయిని ఎవరైనా పెళ్ళి చేసుకుంటారు. అదే నువ్వూ చేస్తే అందులో ఉన్న ఆనందం నీకేమీ కనిపించదు. అనాకారితనంతో జీవితంలో అందరిచేత వెలివేయబడ్డ అమ్మాయిని కష్టం ఇష్టం లేని అభాగ్యురాలిని పెళ్ళి చేసుకుంటే అందులో ఉండే ఆనందం అనుభవించినప్పుడే తెలుస్తుంది. తను సుఖపడటంలో కాక తనవలన ఇతరులు సుఖపడటంలో ఎంత ఆనందం వుందో అనుభవమౌతుంది నీకు. అలా ఇతరులు సుఖపడటంలోనే మన సుఖాన్ని వెదుక్కోవాలి. అదే అసలైన ఆనందం. నిజమైన బ్రతుకు! నా అనుభవం మీద చెబుతున్నాను. నువ్వు నా ప్రాణానివి. నీకూ నేనంటే ఎంత ప్రేమో తెలుసు. అందుకే కోరుతున్నాను. ఆమె అంద వికారాన్ని నీకు అందంగా. బంధంగా మార్చుకో. అందులోని హాయి నీ కర్థమౌతుంది.

అసలీ ప్రపంచంలో అందవిహీనమైనది, నిరుపయోగమైనది ఏదీ లేదు, మనం దానిని సద్వినియోగ పరచుకోకపోతే తప్పు. ఆ అమ్మాయి నిన్ను ప్రాణప్రదంగా ప్రేమించగలదు. జీవితమంతా నీకు ఋణపడి ఉన్నానని కృతజ్ఞత చూపగలదు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానో నీకిప్పుడు అర్థం కాదు. కానీ అర్థం చేసుకుందుకు ప్రయత్నించు. నీ అర్థాంగి హృదయంలో ప్రత్యేకమైన స్థానాన్ని ఎవరూ ఆక్రమించలేని స్థానాన్ని ఆక్రమిస్తావు. అందంగా లేనంతమాత్రాన వాళ్ళకి హృదయమే వుండదనీ, వున్నా అది కూడా అందంగా ఉండదనీ కలలో కూడా భావించకు. నిజానికి అంద విహీనుల కున్నంత ఆత్మ సౌందర్యం మరెవ్వరికీ ఉండదు. తమ అనుభవం ద్వారా అందరినీ అర్థంచేసుకుని ప్రవర్తించడానికి ప్రయత్నిస్తారు వాళ్ళు. అందంగా ఉండని వాళ్ళందరూ అలాగే ఉంటారని కాదు. జీవితంలో నువ్వైనా సుఖపడాలని, నాకు దక్కని ఆనందం నీకైనా దక్కాలని, మీ నవ్వుల జల్లులే నా ఆత్మశాంతని భావిస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను తమ్ముడూ!"

ఇవన్నీ అన్నయ్య నాకెందుకు చెబుతున్నాడో నిజంగా అర్థంకాలేదు నాకా రాత్రి. కానీ మర్నాడు అన్నయ్య నిద్ర లేవలేదు. అప్పుడర్థమైంది అన్నయ్య మాటలలోని ఆంతర్యం! అన్నయ్య ఇంత పని చేస్తాడని నేను కలలోకూడా ఊహించలేదు. అన్నయ్య మాటలు మాత్రం నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. "నిద్రమాత్రలు మింగానని నాతో ఒక్కమాట చెప్పలేదే అన్నయ్యా" అని అనుక్షణం నన్ను నేనే ప్రశ్నించుకుని, కుమిలిపోయేవాణ్ణి. సమాధానం లేని ప్రశ్న! కాని అన్నయ్య తన అనాకారితనానికి ఎంత కుమిలిపోయాడో తలచుకుంటే ఇప్పటికీ .... అతని కళ్ళనిండా నీరు నిండింది. "నీ ప్రశ్నకు సమాధానం దొరికిందనుకుంటాను" అన్నాడు.

"అబ్బ! రాముని కోసం త్యాగం చేసే లక్ష్మణుడుకూడా వున్నాడన్నమాట. కాని అన్ని రోజులు నిద్రపొమ్మంటే నేను నిద్రపోను సుమా. అదీ మీరు ప్రక్కన లేకుండా" భర్త కన్నీరొత్తి అతన్ని నవ్వించాలని చిలిపిగా అంది మీనా. పైకలా అంది కానీ మనస్సులో తన బావగారు ఎదురుగుండా ఉంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది. తన జీవితం బంగారు బాట కావటానికి మార్గదర్శకులు ఆయనకాదూ-అనుకోవటమేమిటి? చేతులు జోడించి, ఆకాశానికేసి చూసింది మీనా.

"ఇంతకూ అసలు కథ పూర్తవలేదు. అప్పుడు మీ చుట్టం ఒకాయన నన్ను కలిసి నీ గురించి చెప్పినప్పుడు నేనే...."

"ఆ కథ నాకు తెలుసులెండి" గర్వంగా అంది మీనా. ★

